


వృత్తిరీత్యా భూమి కొలతలు (సర్వే) చేసే ఉద్యోగాన్ని నిర్వహించినా ప్రవృత్తిరీత్యా కథల ప్రమాణాన్ని కొలిచి చూపిన 'కథన కుతూహల' పరుడైన శ్రీ భమిడిపాటి రామగోపాలం (భరాగో) (6 ఫిబ్రవరి) జన్మదిన సందర్భంగా ఈ కథను ప్రచురిస్తున్నాము.

—ఎడిటర్

**కనీసం యాభైయేళ్ళుంటాయి ఆయనకి. నేనల్లంత దూరాన ఎదురుపడగానే ప్రసన్నుడై పోయేడు. కాస్త దగ్గరగా వొస్తూ వుండగానే వినయంతో, గౌరవంతో ముద్ద అయిపోయేడు. "నమస్కారమండీ" అన్నాడు.**

కంగారు పడ్డాను. పెద్దాయన ... వినయం చూపిస్తూ గౌరవం కనబరుస్తున్నాడు. అది లౌక్యం అయి వుంటుంది. కారణం ... ఏదో అవసరం వుండి వుంటుంది అని సమర్థించుకుని, అంతలోనే ఆయన అవసరం తీర్చడం కోసం ఎలాంటి త్యాగం — సాని చెలితిపడవలసి వస్తుందోనని కొంచెం దిగులుపడ్డాను.

"నమస్కారం!" అన్నాను.

"కులాసా అండి?"

"మరేనండి."

"ఊ ..." దగ్గరగా వచ్చాడు. మరేమిటి కబుర్లు అన్న ధోరణి తెచ్చేసుకుని — "ఎందాక బయల్దేరేరు?" అన్నాడు.

"అబ్బే, ఊరికేనండి — ఏదో అలా వెళ్ళొద్దామని...

"అంతేగదండి మరి!...కుర్రవాళ్ళు.. తాపత్రయం తక్కువగా వున్నప్పుడే కాస్త 'అలా' వెళ్ళి రావడాలూ, కబుర్లు చెప్పడాలూ... నన్ను వేళాకోళం చేస్తూనే ఏదో సమర్థిస్తున్నవాడిలా, మెచ్చుకొంటున్నవాడిలా చిరునవ్వు తెచ్చుకున్నాడు... "ఏమంటారు?" అన్నాడు.

ఆయనెవరో గుర్తు రాలేదు. "కాఫీ తాగుదాం వస్తారా?" అన్నాను పక్కనున్న హోటల్ వేపు తలాడిస్తూ. సోనీ, కాఫీ తాగేటప్పడెలాగేనా కూపీ లాగుదామన్న తలంపుతో.

"అబ్బెబ్బే! ఎందుకండీ! వస్తా... నమండి" అంటూ ఆయన వెళ్ళే ప్రయత్నం చేస్తూ "జడ్జిగారు బాగున్నారా?" అన్నాడు.

"ఏ జడ్జిగారూ?" అన్నాను సరధ్యానంగా.

"మన జడ్జిగారండీ! నారాయణమూర్తి గారు..." అన్నాడు చిరునవ్వుతో.

"మన జడ్జిగారు—" అనగానే తెలిసి పోయింది అతనెవరో.

"ఆ ఆ, మొన్నే ఉత్తరం వచ్చిందండోయ్—" అన్నాను ఆయనెవరో జ్ఞాపకం వచ్చేసిన ఆనందంలో.

నారాయణమూర్తిగారని, ఆ మధ్య మా జడ్జిగారు ఈ వూరికి ట్రాన్సరై వచ్చారు. ఆయనకీ, నాకు అసలు పరిచయమే ఏర్పడేది గాదు. కాని ఆయనకి పెట్స్ కలెక్షన్ హాబీ వుంది. ఆ జంతు-పక్షి సేకరణోద్యమంలో నన్ను ఆయన దృష్టికి తెచ్చింది. ఆయన ఈ వూరికి వచ్చేముందే పోగొట్టుకున్న కుక్కకి, ఆయనకి వుండిన అనుబంధం. ఈ వూరికి వచ్చేముందే కొద్దిగా జబ్బుపడిందట. ఆ సందర్భంలో ఎవరో నన్ను గురించి వారికి చెప్పారుట. మర్నాడే కబురొచ్చింది వెళ్ళాను. కుక్కల గురించి సుదీర్ఘమైన చర్చ అయిన తర్వాత మనుష్యులం పరిచయం చేసుకొన్నాం. తేలిందేమిటంటే, మొదట్లో చాలా రోజుల క్రితం, వాళ్ళ నాన్నా, మా తాతా బతికి వున్నప్పుడు వాళ్ళదీ మాదీ ఓ జిల్లా. దాంతోనూ దీంతోనూ జడ్జిగారు నాయందు బహు ప్రసన్నులై, మనం మనం ఒక్కటి, సుమండీ. అప్పుడప్పుడు మా ఇంటికి వస్తూవుండండి—" అన్నారు.

ఈయన, ఆ జడ్జిగారి ఆఫీసులో హెడ్ గుమాస్తా.

అప్పుడు కూడా, అప్పుడప్పుడు కనపడ్డప్పుడు జడ్జిగారి పరిచయస్తుణ్ణి, బహుశా ఆత్మీయుణ్ణి కావచ్చునని నమస్కారాలు చేస్తూ వుండేవాడు చూడగానే. ఆయన నమస్కారం చేసే పద్ధతి గుర్తించగానే అతనెవరో స్ఫురించి జ్ఞాపకం రావలసిన పరిచయం.

జడ్జిగారు వెళ్ళిపోయారు మళ్ళా ఈ ఊర్నించి ట్రాన్స్ఫరైపోయి. ఆయనతో మా కుక్కా వెళ్ళిపోయింది. అయినా నాకీ రంగనాథందాసుగారి నమస్కారాలు తప్పలేదు రోజూను.

ఆయన పేరు నాకు తెలీదు ఇదే అయి వుంటుందని ఊహ.

ఒక్క విషయం మాత్రం తేలిపోయింది. ఈ రంగనాథదాసుకి నేనంటే ఇలాంటి గౌరవం వుండడానికి కారణం నాకు జడ్జి గారితోగల పరిచయమే. ఇది చాలా సహజమే కదా! ఆ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్నాడు. రేపు దేవుడు చాలా మేలు చేసి మా సబ్ జడ్జి నారాయణమూర్తిగారు కాస్త జిల్లా జడ్జి కావచ్చు. అప్పుడెప్పుడేనా ఈయన నా ద్వారా పొందిగల ఉపకారం ఏమైనా వుందేమో లేక ప్రస్తుతమే ఈ ఊర్నించి మరో చోటికి ఏదైనా ట్రాన్స్ఫర్ లాంటిది కావాలో. నా ద్వారా అవుతుందని అనుకుంటున్నాడో ... అధికారుల స్నేహితులని గౌరవించి వారి మెప్పు సంపాదించడం కూడా వృత్తి ధర్మం కదా!... జడ్జిగారు నాకేదో పరమ మిత్రులని అనుకొంటున్నట్టుంది. పాపం, పిచ్చివాడు. ఆయనగారు ఈ ఊర్నించి వెళ్ళిపోకముందే నన్ను మరిచిపోయి వుంటాడు. నే చిప్పించిన కుక్క ద్వారా నన్ను జ్ఞాపకం తెచ్చుకోగల పరిచయస్తులం. నేను మీకేదైనా చేయవచ్చు. మీరు చేయించుకోనూ వచ్చు. అందులో మొహమాటపడవలసిందేమీ లేదు" అన్నాను ఇంకా దాబుసరిగా.

"ఎంత మాటన్నారండీ! తమరన్నది కరెక్ట్. పెద్దవారితో పరిచయం వున్నా సరే, ఏదైనా ఇల్లాంటిదని తెలియగానే అబ్బే, లేదండీ, వారు నా మాట లక్ష్యపెట్టరండీ అని తప్పుకుంటారే - వాళ్ళందరూ తమర్లా వుంటే ఎంత బాగుండునండీ!" అన్నాడాయన.

నేను ముందు ఆయనవేపు చూసి, తరవాత మా సుబ్బారావు వేపు చూసి గర్వంగా నవ్వాను. అంచేత, జడ్జిగారితో ఏమన్నా సరే మీరు జంకకండి" అన్నాను.

"అదేం కాదండీ— ఆయన నాకు చెయ్యవలసిందేమీ లేదు. తమరే — మీరు ఎక్కడా ఇన్స్యూర్ చెయ్యలేదటగా! అధమ పక్షం ఓ అయిదు వేలకి — ఒక చిన్న పాలసీ తీసుకోవాలి—!".

"అబ్బే! —" నేను చప్పబడ్డాను.

"అహా! ... మీ రలాగంటే కుదరదు. మీరు పాలసీ తీసుకోవలసిందే — ఓ అయిదు వేలకి తీసుకోండి సార్! — ఆ ఎంత! క్వార్టర్కి అరవై లోపు కడితే చాలు..." అని ఆయన మొహమాట పెట్టడం ప్రారంభించాడు.

"చూద్దాం లెండి. అంత అవసరం వచ్చిందేమోగాని, అటువంటి పరిచయం ఏమంత గొప్పదని!...

ఏమయితేనేం! ఈ రంగనాథదాసుగారు చిన్నవాణ్ణే అయినా యిదనక నే నెక్కడ ఎంత మందిలో కనబడ్డా పద్ధతిగా వినయంగా నమస్కారం చెప్పి జడ్జిగారు బావున్నారా అని అడిగి, నా చేత ఉత్తరా లొస్తున్నాయని

అబద్ధం కూడా ఆడించి లోపల — అయ్యో మూర్ఖ మానవుడు! నాకూ, జడ్జిగారికి లేని అనుబంధం వల్ల ఎంతగా మోసపో తున్నాడు అన్న జాలి. నేనే కదా! ఈ.నయును మళ్ళీన ధక్కా మొక్కీలు తిన్న కోర్టు హెడ్ గుమాస్తాని మరువుగా టోపీ వేస్తున్నానన్న గర్వం నాకు కలగజేస్తూనే వున్నాడు. ఉప యోగం లేదని అనుకోడానికి వీల్లేదు. ఆయన తల్చుకుంటే నాకు తెలిసినవాళ్ళెవరైనా కేసు తీర్పు చెప్పించడానికొక్కకపోయినా వాయిదా వేయించడానికైనా అవకాశం వుంది.

* * *

"ఏ కీవాళ ఒక చిత్రమైన వ్యక్తిని చూపి స్తాను" అని సుబ్బారావుని బజారుకి లాక్కెళ్ళాను. సెంటరు కెళ్ళి నిలబడాలి. అక్కడికి రంగనాథదాసుగారు వస్తారు. మామూలుగా నమస్కారాలూ అవీ అవు తాయి. ఆయన వెళ్ళాక మా హిపోక్రసీ చూసి గర్వంగా నవ్వుకుంటాము. ఎందరికో చూపించేను ఆయన్ని. సుబ్బారావు కూడా చూడాలి.

సెంటర్‌లో నిలబడ్డాం. కాసేపటికి ఆయన వచ్చాడు. దూరం నుంచే చిరునవ్వు చిందుకుంటూను. మామూలు నమస్కా రాలు కాగానే "జడ్జిగారి దగ్గర్నుంచి ఉత్తరం వచ్చిందండోయ్ ఇవాళ" అన్నాను గ్రవగ ల్భంగా సుబ్బారావు నేపు కన్ను చికిలిస్తూ.

"జడ్జిగారి ఉత్తరం మాటకేంగాని తమతో తీరికగా మాట్లాడాలి! కాస్త ఇంటికి దయచేస్తారా?" అన్నాడాయన.

నా కాశ్చర్యం వేసింది. "ఏమిటండోయ్ అంత ముఖ్యమైన విషయం" అన్నాను.

"మరేం లేదు. ఎన్నాళ్ళ నుంచో తమర్ని రిక్వెస్ట్ చేద్దామనుకుంటున్నాను! తమరే మంటారో అని జంకుతూ వెనకా ముందూ ఆలోచిస్తున్నానండీ—" అన్నాదాయన వినయంలోంచి చనువులోకి వచ్చేస్తూ.

"చెప్పండి, మరేం ఫరవాలేదు. ఇక్కడ పైవాళ్ళెవరూ లేరుగా! — ఇతను మా ఫ్రెండు సుబ్బారావని —చింతలూరు పేట్లో పొగాకు ఇన్‌స్పెక్టర్ ... ఏం జడ్జిగారితో ఏదన్నా పనా?" అన్నాను కొద్దిగా దర్పంతో.

"జడ్జిగారితో కాదండీ! తమతోనే" అని ఆయన అనగానే భయం పోయింది.

"అదిగాదు, చెప్పండి. ఏదన్నా ట్రాన్స్ ఫరో, ప్రమోషనో ఇలాంటి చేనైనా మీరుగా అడిగితే ఇవ్వరుగా. నేను చేయించి పెడ తాను. మీకా భయం అక్కర్లేదు ... అన్ర రాల్! మీరు పెద్దవారు! మనం మనం నన్నడు" అన్నాను — ఒక్కసారిగా గర్వం అంతస్తుల్లోంచి దూకలేక.

తమరు చూద్దాం అన్నారంటే చేద్దాం అన్నారన్నమాటే. తమరంత ఉదారులని నాకు మొదట్నుంచి తెలుసు ... కాని అవసరమైనప్పుడు చేద్దాంలే అన్నారే — అవసరం మనకి చెప్పి వస్తుందా బాబూ! (మృత్యువు చెప్పి వస్తుందా నాయనా!) అని వినపడింది నాకు. హడలిపోయాను.

ఇన్సూరెన్స్ భాష అంతా చెవులలో మోగు తోంది.

మళ్ళా ఆయన అందుకున్నాడు!

"—జడ్జిగారు బహు పెద్దమనిషి. వారి దయవల్ల పెన్షన్ పేపర్స్ తొందరగానే సెటిలయిపోయాయిగాని, రోజులు గడవడం చాలా దుర్లభంగా వున్నది స్వామీ! — ఏదో ఇలా మీ చేత మీరో వెయ్యి, మీరో వెయ్యి చేస్తే అదే మాకు పదివేలు!"

"పెన్షనేమిటి?" అన్నాను.

"అదేనండి. నేను రిటైరయి నాలుగు నెలలయిందిగా! ఇంకో నెలకి రిటైరవు తానవంగా జడ్జిగారు నా కాగితాలన్నీ సహ కల్యంగా పరిశీలించి గవర్నమెంట్‌కి పంపే ఏర్పాటుచేసి మేలు చేశారు. తమరు మాత్రం! అంత గొప్ప హృదయంగలవారి స్నేహితులు! నన్ను వేరే విధంగా చూస్తారా! రేపు దర్శనం చేసుకుంటాలెండి. పొద్దున పూట ఖాళీగానే వుంటారుగా!" అని ఆయన హడావుడిగా వెళ్ళిపోయారు.

రిటైరయిపోయాడా, రంగనాథదాసు గారు!? ఇన్సూరెన్స్ ఏజన్సీ తీసుకున్నాడా! అందుకా, ఈ నమస్కారాలు, పలకరింపులు. ఇంక నన్ను వదుల్తాడా ... అదేదో కథ చెప్తారు — వెనుకటికి ఓ ఆసామి అయి దంతస్తుల మేడ మీద కూచుని వుంటే ఇన్సూరెన్స్ ఏజెంట్ వచ్చి ఇన్సూర్ చేయ మని పోరగా పోరగా ఆయన విరాకుపడి అయిదంతస్తుల మేడ మీంచి ఆ ఇన్సూరెన్స్ ఏజెంట్‌ని కిందకి గిరాటెయ్యగా! అతగాడు కందుకమువోలె క్రిందంబడి మగుడ మీద కిన్నెగసి బట్టలూ అవీ దులుపుకొని అయి దంతస్తులు అవలీలగా ఎక్కేసి మళ్ళా ఆసామిని కలుసుకుని "మొత్తానికి బలే సరసులండీ మీరు. మోటువరం చేశారు నాలుగాని, ఇంతకీ ఎంతకి ఇన్సూర్ చేస్తారో చెప్పండి" అన్నాట్ట.

ఈయన నా ఫ్రెండని తెలిస్తే నా మిత్ర బృందం నన్ను బ్రతకనిస్తారా!

అయ్యో! ఇంక నాకేద్ది దారి! ఏ వూరేనా ట్రాన్స్‌ఫర్ చేయించుకుంటె!... నా కెవ రున్నారు దన్ను? — ఆ జడ్జిగారి దగ్గరకే వెళ్ళి ఆయనకి నమస్కారం చెప్పి, ఆయన దగ్గర అల్లారుముద్దుగా పెరుగుతున్న మా కుక్కనోసారి దువ్వి, ఆయన్ని, వాళ్ళ వాళ్ళని పేరు పేరు వరుసన కూలాసా అడిగి, బంధువుల దగ్గర్నుంచి జాబులొస్తున్నాయో లేదో భోగట్టా చేసి అయ్యా తమరు అడ్డు పడి నన్నెక్కడికేనా ట్రాన్స్‌ఫర్ చేయిం చండి. లేకపోతే ఈ ఆపద గడవదు— అని విన్నవించుకొని బ్రతిమలాడాలి! ఆయన కిదో పెద్ద పనిగాదు.

"పద సుబ్బారావూ. పోదాం" అని ఇటు తిరిగాను. అతనక్కడ లేడు — ఒకరిద్దరు ఉలిక్కిపడి చూసి, వెంటనే నవ్వుకుంటు న్నారు.

●









